# వరద నివారణపై బల్దియా ఫోకస్

-నాలాల పూడికతీత పనులు వేగవంతం
-పెండింగ్‌లో ఉన్న 120 పనులకు టెండర్లు పూర్తి
-పనుల తీరుపై నిరంతరం అధికారుల పర్యవేక్షణ






**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** వచ్చేవర్షాకాలంలో కురిసే వర్షాలకు రోడ్లు,కాలనీలు జలమయం కాకుండా చూడటంతోపాటు, ఆయా ప్రాంతాల్లో నీరు నిల్వకుండా చర్యలు తీసుకునేందుకు జిహెచ్ఎంసి ఫోకస్ పెట్టింది వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నగరంలోని సుమారు 900 కి.మీ.ల పొడున్న చిన్న, మధ్య, భారీ తరహా నాలాలు వర్షంతో నీటితో నిండి పొంగి ప్రవహించకుండా ఉండేలా సుమారు రూ.55 కోట్ల వ్యయంతో మొత్తం 203 పనులు చేపట్టేందుకు జీహెచ్ఎంసీ అధికారులు టెండర్ల పక్రియను చేపట్టారు. వీటిలో120 పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు కాంట్రాక్టర్లు ఖరారైన 83 పనులకు వర్క్ ఆర్డర్లు ఇచ్చి పనులు చేపట్టారు. కాంట్రాక్టర్లు ముందుకు రాని 120 పనులకు రెండో సారి టెండర్ల ప్రక్రియను నిర్వహించి, కాంట్రాక్టర్లను ఖరారు చేసి పనులను అప్పగించటంతో కొద్ది రోజుల నుంచి పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు ఇంజనీర్లు వెల్లడించారు. ఈ పనులన్నీ వర్షాకాలం ప్రారంభానికి పక్షం రోజుల ముందే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

**నిరంతర పర్యవేక్షణ..**

నాలాల పూడికతీత పనులకు సంబంధించి గతంలో అక్రమాలు చోటుచేసుకోవటంతో గడిచిన మూడేళ్ల నుంచి జీహెచ్ఎంసీ అధికారులు నాలా పూడికతీత పనులపై నిరంతర పర్యవేక్షిస్తున్నారు. అంతేగాక, నాలాల పూడికతీత పనులను నేరుగా ఫీల్డు లెవెల్ లో పర్యవేక్షించాలని స్థానిక సర్కిల్ ఇంజనీర్లను బాధ్యులను చేశారు. పనుల్లో అక్రమాలు జరిగినా, వానా కాలం నాలాల్లో ఏవరైన పడిన ఘటనలు సంభవించినా, స్థానిక ఇంజనీర్లనే జవాబుదారులను చేస్తూ గతంలోనే ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ప్రస్తుతం ప్రమాదకరంగా, ఓపెన్‌గా ఉన్న నాలాలకు సర్కిల్ స్థాయి అధికారులు ఫెన్సింగ్ లను కూడా ఏర్పాటు చేశారు. దీంతో పూడికతీత పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని జీహెచ్ఎంసీ మెయింటనెన్స్ విభాగం ఇంజనీర్లు చెబుతున్నారు. పూడికను తీస్తున్న కాంట్రాక్టర్లు పారదర్శకంగా పనులు చేసేందుకు వీలుగా నాలాలను పలు స్ట్రెచ్‌లుకా విభజించి, ఏ స్ట్రెచ్ నుంచి ఎంత పూడిక తీశారు? దాన్ని తూకం వేసి, దాన్ని తరలిస్తున్న వాహనం నెంబర్లను సైతం రికార్డు చేస్తున్నట్లు తెలిసింది. గడిచిన చాలా సంవత్సరాలుగా నాలాల్లోని పూడికతీత పనుల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చవుతున్నా, నాలాల్లోని పూడిక ఆశించిన స్థాయిలో బయటకు రాలేదు. ఫలితంగా పలు నాలాలు చిన్న పాటి వర్షానికి పొంగి ప్రవహిస్తూ, అందులో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలున్నాయి. ఏదేమైనా వర్షాకాలానికి పక్షం రోజుల ముందే ఈ పూడికతీత పనులు పూర్తి కావాలంటూ అధికారులు కాంట్రాక్టర్లకు సూచించినట్లు పలు నాలాల వద్ద పనులు ఊపందుకున్నట్లు ఇంజనీర్లు వెల్లడించారు.

## మిగిలింది నాలుగురోజులే..

-ఓటిఎస్ ద్వారా ఆస్తి పన్ను చెల్లింపునకు గడువు
-బకాయి చెల్లించి వడ్డీ పై 90 శాతం రాయితీ పొందండి
-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్ మార్చి 27,ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి కల్పించిన వన్ టైమ్ స్కీమ్ (ఓటిఎస్) పథకానికి ఇంకా నాలుగు రోజులే గడువు ఉందని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ నెల 31లోపు బకాయి ఉన్న ఆస్తిపన్నును చెల్లించి, ఓటిఎస్ ద్వారా వడ్డీ పై 90 శాతం పన్ను రాయితి పొందాలని సూచించారు. ఆస్తిపన్నును ఆన్‌లైన్, సిటీజన్ సర్వీస్ సెంటర్లు, ఈ సేవా కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, సర్కిల్ ,హెడ్ ఆఫీస్ లో ఉన్న సిటిజన్ సర్వీస్ సెంటర్లు ఉదయం 8 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పనిచే స్తాయని ఆయన తెలిపారు. అలాగే ఇంటి వద్దకు వచ్చే బిల్ కలెక్టర్లకు కూడా నేరుగా ఆస్తిపన్ను చెల్లించి, రాయితితో కూడిన రశీదులను పొందాలన్నారు. అంతే కాకుండా ఆన్ లైన్, మైజిహెచ్ఎంసి యాప్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. బకాయి ఉన్నఆస్తి పన్నుపై 90 శాతం రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. పన్ను చెల్లించిన వారు నగర అభివృద్ధికి దోహద పడిన వారవుతారని కమిషనర్ పేర్కొన్నారు.

## ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

- అనాథగా మారిన నాలుగేళ్ల కుమారుడు

**నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త :** భార్యా,భర్తల మధ్య ఘర్షణల కారణంగా ఓ వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాకర సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... సబితారాయ్(22) తన భర్త కరుణాకర్, కుమారుడు అన్ష(4)లతో కలిసి రెండు నెలల క్రితం నార్సింగికి వచ్చింది. స్థానికంగా హౌస్‌కీపింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తుంది. తరుచూ భార్య,భర్తలు గొడవ పడుతూనే ఉంటారని స్థానికులు, మృతురాలి తండ్రి పోలీసులకు తెలిపారు. గురువారం ఉదయం ఏడున్నర గంటలకు భర్త కరుణాకర్ పనిమీద ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో కుమారుడు అన్షను పక్కనే ఉన్న తండ్రి ఇంటికి పంపింది. తలుపులకు గొళ్లెం పెట్టుకొని టవల్‌తో ఇనుప చువ్వకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మనుమడు అన్ష తల్లివద్దకు వెళ్లడం, తిరిగి రావడం జరిగింది. దీంతో అంజలీరాయ్ దాస్ కూతురు సబితారాయ్‌కు ఫోన్ చేస్తే సమాధానం ఇవ్వలేదు. ఇంటికి వెళ్లి చూడగా తలుపులు ఎంత కొట్టిన తెరువలేదు. కిటికీలో నుంచి చూడగా ఉరేసుకొని కనిపించింది. తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందింది. భార్య,భర్తల మధ్య జరుగుతున్న గొడవల కారణంగా మనస్థాపం చెందిన సబితారాయ్ ఆత్మహత్మ చేసుకుంది అంజలీరాయ్ దాస్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు తెలిపారు. తల్లి మరణించగా, తండ్రి జైలుకెళ్లడంతో ఏ నేరం చేయని నాలుగేళ్ల చిన్నారి అనాథగా మారాడని స్థానికులు పేర్కొన్నారు.

## లారీ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి దుర్మణం

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** లారీ ఢీకొని ఒక ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మండలం, కొర్రెముల గాయత్రినగర్‌లో నివసించే మాచర్ల జోసెప్ (46) పాస్టర్‌గా పనిచేస్తున్నాడు. అయితే గురువారం మధ్యాహ్నం ఎల్‌బినగర్ నుంచి ఉప్పల్ వైపు ద్విచక్ర వాహనంపై వస్తుండగా వెనక నుంచి వచ్చిన నవత ట్రాన్స్‌పోర్టుకు చెందిన లారీ ఢీకొట్టింది. దీంతో అతను తీవ్ర గాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకొని యువతి ఆత్మహత్య

**సంజీవరెడ్డి, నగర్,మార్చి 27 ప్రభాతవార్త:** ప్రేమ విఫలమై ఓ యువతి మృతి చెందిన సంఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఎస్.నగర్ హాస్టల్ నివాసం ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నంధ్యాల జిల్లా అయ్యలూర్ గ్రామానికి చెందిన పెరుమళ్ల శశికళ అనే యువతి 24 ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది. ఎస్. ఆర్.నగర్ హాస్టల్‌లో నివాసం ఉంటూ కె.పిహెచ్‌పిలో ఓ ప్రైవేట్ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తు ంది. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మహిళా మృతి

**సంజీవరెడ్డి నగర్,మార్చి 27 ప్రభాతవార్త:** సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లు తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎర్రగడ్డ మెట్రో షన్ దగ్గరలో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యమైందని, వయసు దాదాపు (50) సంవత్సరాలు ఎర్రగడ్డ పరిసర ప్రాంతాలో సంచరిస్తుండేదని స్థానికులు తెలిపారు. బుధవారం సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి ఆమెను భరత్ నగర్ బ్రిడ్జి కిందగల కెజిఎన్ చికెన్ సెంటర్ పక్కన శారీరకంగా కలిసి తరువాత తీసుకెళ్లిన వ్యక్తి ఆమెను కొట్టగా అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మహిళా మృతదేమాన్ని గాంధీకి తరలించారు.

## ప్రవీణ్‌కుమార్ మృతిపై ప్రభుత్వాలు సమగ్రంగా విచారణ జరిపించాలి

-క్రైస్తవ సంఘాలు, బిషప్‌లు, రెవరెండ్‌లు, సిస్టర్స్ డిమాండ్



ప్రవీణ్‌కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులతో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

**సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** మహోజ్ఞాని, క్రైస్తవ మత ప్రసంగీకులు పగడాల ప్రవీణ్‌కుమార్ మృతిపై క్రైస్తవులందరికి అనుమానాలు ఉన్నందున ప్రభుత్వాలు తక్షణమే విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని పలు క్రైస్తవ సంఘాల నాయకులు, బిషప్‌లు, రెవరెండ్‌లు, సిస్టర్స్ డిమాండ్ చేశారు. వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటి ప్రధాన కార్యదర్శి డా.రాధామ్యాథూస్ ఆధ్వర్యంలో గురువారం నాడిక్కడ అమృతవాణిలో జరిగిన ప్రవీణ్‌కుమార్ సంతాపసభలో బిషప్ ఆనంద్,డా.అబ్రహాం, రెవరెండ్ శామ్యెల్, ఐజయ్య, రాజాకింగ్, సునీత, ఎస్తేర్, విజయా ఇమ్యానియేల్,రాజేంద్ర ప్రసాద్, డెవిడ్ ప్రాంక్లీన్, పాస్టర్ క్రీస్‌శ్రీకాంత్, వినోద్‌బాబు, డా.రాధా మ్యాథూస్ తదితరులు ప్రసంగించారు. ప్రవీణ్‌కుమార్‌పై కొంతమంది హిందూ మతోన్మాదులు కక్షగట్టి హత్య చేశారని, ఆయన ఎవరికి ఏలాంటి హాని తలపెట్టె వ్యక్తి కాదని, శాంతి కాముకుడని, ప్రజలలో శాంతిని, జ్ఞానాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేశారని వారు తెలిపారు. తన పిల్లలతోపాటు అనాథ పిల్లలకు ఆశ్రయిం కల్పించి కన్న బిడ్డల్లా చూసుకుంటున్నారని వారు చెప్పారు. ఆయన చేస్తున్న ప్రసంగాలపై కొంత మంది హిందూ మతోమన్మాదులు దురుద్దేశ పూర్వకంగా మట్టుపెట్టారని, ఇది ఖచ్చితంగా ముమ్మాటికి హత్యయేనని వారు ఆరోపించారు. సమగ్రంగా విచారణ జరిపిస్తే నిజాలు వెలుగులోకి వస్తాయని వారు చెప్పారు. ప్రభుత్వాలు తక్షణమే చర్యలు తీసుకోకపోతే క్రైస్తవులు పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రవీణ్‌కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కొవ్వొత్తులతో ప్రార్థనలు నిర్వహించారు.

## తెలుగు నాటకానికి జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి

-రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల



కళాకారులను సత్కరించిన దృశ్యం

**రవీంద్రభారతి మార్చి 27 ప్రభాతవార్త:** తెలుగు నాటకం జాతీయ స్థాయి గుర్తింపు కు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్మన్ అలేఖ్య పుంజాల అన్నారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రముఖ నాటక సంస్థ రస రంజని ముప్పై రెండవ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న నాటక ప్రదర్శనలు చివరి రోజు జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అలేఖ్య పాల్గొని మాట్లాడారు సంగీత నాటక అకాడమీ నాటక రంగం ను ప్రోత్సహించేందుకు కట్టు బడి వుందని చెప్పారు డాక్టర్ రమణ రస రంజని సంస్థను సమర్థ వంతంగా నడుపుతూ తెలుగు నాటకానికి వూపిరి ఇస్తున్నారు అని పేర్కొన్నారు అధ్యక్షత వహించిన రస రంజని ఊపాధ్యక్షుడు డాక్టర్ డి విజయ భాస్కర్ మాట్లాడుతూ యువతను నాటక రంగం పై ఆసక్తి కలిగించే విధం గా రస రంజని పలు చర్యలు చేపట్టిందని అన్నారు ప్రతి సంవత్సరం రంగస్థల యువ ప్రతిభావంతుడు కి అవార్డ్ అందిస్తున్నామని తెలిపారు అంజన్ మంకెనపల్లి కి అతిథులు సత్కరించి నగదు పురస్కారం బహుకరించారు వేదిక పై సినీ జర్నలిస్టు రెంటాల జయదేవ రంగస్థల ప్రయోక్త డి ఏస్ ఎన్ మూర్తి తమ అభినందలు తెలిపారు కార్యదర్శి నట రాజ్ స్వాగతం పలుకగా రామ కోటేశ్వర రావు అరుణ కుమార్ నారాయణ స్వామి వి రాధా కృష్ణ పర్యవేక్షణ చేశారు.అనంతరం పి మృత్యుంజయ రావు రచించిన ధర్మో రక్షతి నాటకాన్ని యువ దర్శకుడు వాసు దర్శకత్వం ప్రదర్శించారు ప్రతి వ్యక్తీ తనలో మంచి నీ పెంచు కుంటే సమాజం లో ద్వేష భావం వుండదు ఎవరి మంచి ధర్మం వారిని రక్షణ చేస్తుంది అన్న సందేశం తో నాటకం ముగుస్తుంది.


హైదరాబాద్ వార్త




## ఉప్పల్‌లో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ సందడి

-ట్రాఫిక్ రద్దీతో ఇక్కట్లు - స్టేడియంలో అధిక రేట్లతో విక్రయాలు





**ఉప్పల్, మార్చి 27**

**ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో గురువారం జరిగిన ఐపిఎల్ మ్యాచ్‌తో స్టేడియం బయట కోలాహలం నెలకొంది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్, లక్నో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ కోసం సాయంత్రం 4 గంటల నుంచే వివిధ ప్రాంతాల నుంచి ప్రేక్షకులు స్టేడియం లోపలికి రావడం ప్రారంభించారు. రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభ సమయానికి ప్రేక్షకులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికి గంట తర్వాత పూర్తిస్థాయిలో నిండిపోయింది. స్టేడియం లోపల మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయగా, స్టేడియంలోకి వచ్చే దారులను పోలీసులు మూసివేసి టిక్కెట్లు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. క్రీడాకారులు పెవిలియన్‌కు వచ్చే సమయంలో ఫోటోలు తీసేందుకు ప్రేక్షకులు పోటీ పడ్డారు. స్టేడియంలో మధ్యాహ్నం నుంచి విధులు నిర్వహిస్తున్న పోలీసులకు రాత్రి వరకు కూడా భోజనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురైయా య్యరు. పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎసిపిలు గేట్‌నెం.2 నుంచి వెళ్లే దారిలో బోజనాల వ్యాన్ కోసం ఎదురు చూస్తూ గడిపారు. సుమారు 3 వేల మంది వరకు పోలీసులు విధులలో ఉండడం వల్ల ఆహారం అందించేందుకు నిర్వహకులు ఇక్కట్లు ఎదురొ న్నారు.



**ఐపిఎల్ మ్యాచ్‌తో ఉప్పల్‌లో సందడి :** ఐపిఎల్ మ్యాచ్ చూసేందుకు ప్రేక్షకులు అధికంగా తరలిరావ డంతో గ్యాలరీలు నిండిపోయాయి. అధికశాతం మంది కాంప్లమెంటరీ పాసుల కోసమే తంటాలు పడ్డారు. కేవలం తక్కువ రేటు ఉన్న టిక్కెట్లకు మాత్రమే డిమాండ్ ఉండగా, అధిక రేట్లు ఉన్న టిక్కెట్లు కొనుగోలు చేసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపలేదు. అదే విధంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కాంప్లమెంటరీ పాసులు పొంది తమ బంధువులు, అనుయా యులకు ఇచ్చారు. మరోవైపు పోలీసులు, ఇతర అధికారులు మధ్యాహ్నం నుంచే బందోబస్తులో ఉండడంతో రాత్రి వరకు నిరసించిపోయారు.

**అధిక రేట్లతో తినుబండరాల విక్రయాలు :** ఐపిఎల్ మ్యాచ్‌ల సందర్భంగా రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఉన్న తాధికారుల సాక్షిగా స్టేడియంలో తినుబండరాల రేట్లు ఇష్టానుసారంగా పెంచి విక్రయిస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. క్రికెట్ మ్యాచ్ చూసేందుకు లోపలికి వచ్చిన ప్రేక్షకులు మ్యాచ్ ముగిసే వరకు బయటకు వచ్చేందుకు వీలు లేదు. బయటకు వస్తే వారి పాసులు తిరిగి అనుతించకుండా నిర్వహకులు నిబంధనలు విధించారు. అయితే మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు బిర్యానీ ఫ్యాకెట్లు, టీ,కాఫీ, కూల్‌డ్రింక్ వంటి పానీ యాలను ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి విక్రయాలు చేశారు. బయట తక్కువ ధరకు లభించే వస్తు వులను స్టేడియంలోకి తెచ్చి రేట్లు పెంచి విక్రయి స్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. కార్పొరేట్ బా క్స్‌లు, విఐపిలు, పోలీసులు, ఇతర ప్రముఖులకు మాత్రమే తినుబండరాలు, నీటి బాటిల్స్ ఉచితంగా అందిస్తున్నారు. ప్రేక్షకులకు మాత్రం మంచినీటితో మొదలుకొని తినుబండరాల వరకు కౌంటర్ల వద్దే కొనుగోలు చేయాల్సి వచ్చింది. పోలీసులు సైతం చూసీచూడనట్లు వ్యవహ రించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మరో ఆరు మ్యాచ్‌లు జరగాల్సి ఉన్నందున అధిక రేట్లకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని ప్రేక్షకులు కోరుతున్నారు.

## తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలు

-గతంలో హత్యకేసులో నిందితుడిగా వుండి దొంగగా అవతారం
-రూ.20లక్షల విలువ చేసే బంగారం, వెండి స్వాధీనం
-ఫేస్‌బుక్, వాట్సప్ స్టేటస్‌ల పట్ల జాగ్రత్త పాటించండి
-బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ విజ్ఞప్తి



బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ బాచుపల్లి దొంగతనం వివరాలను వెల్లడిస్తున్న దృశ్యం.చిత్రంలో నిందితుడు మహ్మద్ నదీమొద్దీన్ నాజర్

**కుత్బుల్లాపూర్, మార్చి 27 ప్రభాతవార్త** తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతూ తప్పించుకుని తిరుగుతున్న ఓ ఘరానా నేరస్తుడిని బాచుపల్లి పోలీసులు అరెస్టుచేసి అతనివద్దనుండి పెద్దమొత్తంలో నగలు, నగలు స్వాదీనం చేసుకున్నారు. బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ తెలిపిన ప్రకారం గత కొంతకాలంగా తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా మహ్మద్‌నాజర్(35) దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఇతడు గతంలో సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి హత్యకు పాల్పడి జైలుకువెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చాడు. తిరిగి తాళాలు వేసిఉన్న ఇళ్లను లక్ష్యంగా బాచుపల్లిలోని పలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడసాగాడు. మార్చి 22రాత్రి వేళలలో తమ ఇంటిలో దొంగలుపడ్డారని ఇంటియజమాని నిరీషా ఇంట్లో 25తులాల బంగారం, 13 తులాల వెండితోపాటు ఇంట్లో మొత్తం 13 వస్తువులు దొంగిలించారని బాదితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈకేసులో విచారణ ప్రారంభించిన కూకట్‌పల్లి ఎసిపి , బాచుపల్లి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ ప్రారంభించి నేరస్తుడిని అదుపులోకి తీసుకున్నట్లు బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ తెలిపారు. నేరస్థుడు నాజర్‌పై 2013లో మర్డర్ కేసులో ప్రధాన నిందితుడు కాగా కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డు పరిధిలో నాలుగు కేసులు ఉన్నాయని, బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకకేసులో నిందితుడని డిపిపి సురేశ్‌కుమార్ తెలిలిపారు. ఈవెంట్ ఆర్గనైజర్లుగా పనిచేసే శోభారాణి, నిరీషాలు తమ వద్దవున్న బంగారు ఆభరణాలులవిషయమై ముచ్చటించుకుంటున్న సమయంలో పక్కనే విని ఇవన్ని వింటున్న నాజర్ సోషల్‌మీడియా ద్వారా నిరీషా ఇంట్లోలేదని, ఈవెంట్ మేనేజ్‌మెంట్ గురించి మరోప్రాంతానికి వెళ్లినట్లు ఫోన్‌స్టేటస్ ద్వారా గుర్తించి ఆమెఇంట్లో చోరీకి పాల్పడ్డట్లు నేరస్తుడు అంగీకరించినట్లు డిసిపి సురేశ్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగ ఆయన ఫోన్‌లో స్టేటస్, ఇన్‌స్ట్రాగ్రామ్‌లో తాము ఊరు వదిలివెలుతున్నట్లు ఎన్నిరోజులు వెళ్ళేది, ఎప్పుడు వచ్చేది వివరాలను వెల్లడించరాదని తెలిపారు. ఇలాంటి పనులను సునిశితంగా పరిశీలించే సైబర్‌నేరగాళ్లు పథకం ప్రకారం దొంగతనాలకు పాల్పడే ప్రమాదం వుంటుందని ఆయన ప్రజలకు సూచించారు.

ఈమేరకు కూకట్‌పల్లి ఎసిపి కె.శ్రీనివాసరావు, బాచుపల్లి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ జె.ఉపేందర్ రావు, డిటెక్ట్యూ ఇన్‌స్పెక్టర్ పి.యాదయ్యగౌడ్, బాచుపల్లి డిఎస్ఐ డి.చంద్రశేఖర్, పోలీసు కానిస్టేబుళ్లు టి.అంజయ్య, టి.శ్రీనివాసరావు,ఎం.కనకయ్యలు పాల్గొన్నారు.కేసులో ప్రత్యేకశ్రద్ద చూపించి నిందితుడిని సకాలంలో అదుపులోకి తీసుకున్నందుకు బాచుపల్లి పోలీసు సిబ్బందిని బాలానగర్ డిప్యూటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ అభినందించారు.

## చిక్కడపల్లి శ్రీవారి ఆలయం హుండీ ఆదాయం రూ.16లక్షల 22వేల154

### -వెంకన్న హుండిలో విదేశీ కరెన్సీ



లెక్కింపు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి హుండి లెక్కింపు గురువారం జరిగింది. మొత్తం 63రోజులకుగాను ఆలయానికి రూ.16లక్షల22వేల154 ఆదాయం లభించింది. గురువారం ఆలయం వ్యవస్థాయ వంశీయుడు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో ఎస్.అన్నపూర్ణ, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో నోట్లు రూ.15లక్షల38వేల074 కాగా, కాయిన్స్ రూపేణ రూ.84వేల080, విదేశీ నగదులో భాగంగా అమెరికన్ డాలర్లు 27, యురోలు 50, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఏఈ) దిరమ్స్ ఐదును కొందరు అజ్ఞాతభక్తులు హుండిలో వేశారు. దేవాలయం అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయం నిర్వాహకులు కోరారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ చిక్కడపల్లి శాఖ బ్యాంక్ అధికారులు, దేవాలయం సిబ్బంది తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

## తార్నాక లేబర్ అడ్డాలో చలివేంద్రం ప్రారంభం



తార్నాక లేబర్ అడ్డాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

**తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త :** తార్నాకలో మహంకాళి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో తార్నాక సెయింట్ ఆన్స్ స్కూల్ లేబర్ అడ్డా వద్ద గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్ర రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్ యాదవ్, కొన్నె సంపత్, పోచయ్య యాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, శారద మల్లేష్, అనిత, రాముపర్మ, కిరణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర బిజెపి నాయకులు జిల్లా బిజెపి నాయకులు డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నాచారం ఈద్గా మరమ్మతు పనుల పరిశీలన



ఈద్గాలో మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త :** నాచారం ఎర్రగుంటలో ఉన్న ఈద్గా మరమ్మతు పనులను కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా నాచారం ఎర్రకుంట ఈద్గాలో సుమారు రెండువేల మంది ముస్లింలు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అలాంటి ఈద్గాలో చాలావరకు పిచ్చి మొక్కలు అలాగే గడ్డి ఉండడంతో కార్పోరేటర్ గురువారం ప్రత్యేక చొరవ తీసుకొని ఈద్గా మొత్తం శుభ్రపరిచే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్, నాయకులు సాయి జన్ శేకర్, దాసరి కర్ణ, మంగోల్, శివకుమార్, కట్ట బుచ్చన్న గౌడ్, వాసు, కెప్టెన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

**కంటోన్మెంట్, మార్చి 27 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమం కోసం అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. 1 వార్డు నేతాజీ నగర్‌కు చెందిన సంధ్య, పెన్షన్‌లైన్‌కు చెందిన నూర్జాబేగం, సంజీవయ్య నగర్‌కు చెందిన పి.వాసులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం మేడ్చల్ ఎమ్మెల్యే సి.హెచ్.మల్లారెడ్డి కోటా కింద మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులను గురువారం జె.ఎం.ఆర్.చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ రామక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు అసీన్‌ఖాన్, విజయ్, ఇమ్రాన్, నర్సింగ్‌రావ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రిజర్వేషన్లకు ప్రధాన కారణం సర్‌సయ్యద్ అమ్మద్‌ఖాన్ : విజిఆర్ నారగోని




**సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** భారతదేశంలో రిజర్వేషన్లు రావడానికి ప్రధానమైన కారకులు మహాజ్ఞాని సర్ సయ్యద్ అమ్మద్‌ఖాన్ అని ఆయన సేవలు మరువలేనివని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వి.జి.ఆర్.నారగోని చెప్పారు. 1909లో బ్రిటిష్ పరిపాలనలో 9 ప్రసిడెన్సీలలో ముస్లిం సమాజానికి రాజకీయ రిజర్వేషన్‌లు లభించాయని, ఆ తరువాత బ్రాహ్మణేతరులకు, సిక్కులకు, అంటరాని కులాలకు, మహిళలకు రాజకీయ రిజర్వేషన్‌లు లభించాయని ఆయన వివరించారు. సర్ సయ్యద్ అమ్మద్‌ఖాన్ 128వ జయంతి సభ గురువారం బిసి కార్యాలయంలో జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ సర్ సయ్యద్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు, వర్గాలకు అసెంబ్లీలో రాజ్యాధికార ప్రాతినిధ్యం సాధించుకోవడానికి సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ జయంతి సభలో ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్, మీనగా గోపి బోయ, సి.పరమేశ్వరి, హైదరాబాద్ స్టేట్ పార్టీ అధ్యక్షుడు గుండు అంజయ్యనేతాజీ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు సర్ సయ్యద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## సమస్యలతో సతమతమవుతున్న లక్ష్మీనగర్ కాలనీ ప్రజలు

### - మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



మణికొండ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో పర్యటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృశ్యం

**నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ వాసులు సమస్యలతో సతమతం అవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ నాయకుల బృందం లక్ష్మీనగర్ కాలనీలో పర్యటించి, అక్కడి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో కన్నా మణికొండ మున్సిపాలిటీలోనే అధికారులు ఆస్థి పన్నులు అధికంగా వసూలు చేస్తుండడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ ఆస్థి పన్ను పెంచుతున్నట్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏమాత్రం చర్చించకుండా ఏకపక్షంగా పెంచి, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులలోకి నెట్టారని ఆరోపించారు. వర్షాకాలంలో వరదనీరంతా ఈ కాలనీలోని ఇళ్లను ముంచుతుందని, ఎన్నిమార్లు ఈ సమస్యను పరిష్కరించాలని, పాలకులు, అధికారులను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారన్నారు. ఇష్టానుసారంగా రోడ్లను తవ్వుతున్నారని, కొత్తరోడ్డు వేయకుండా, కేవలం ప్యాచ్ వర్క్‌లు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్, మంచినీరు, కరెంటు, ఆస్థిపన్నుల సమస్యలతో లక్ష్మీనగర్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించి పరిష్కారమయ్యేలా మావంతు పోరాడుతామని సీతారాం ధూళిపాళ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్, నరేందర్, శ్రీకాంత్, విఠల్, మల్లేష్, దిలీప్, కిరణ్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, సుమనళిని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులను ప్రోత్సహించడం అభినందనీయం

### - సినీ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త:** డిజిటల్ మీడియా నుంచి నాణ్యమైన వార్తలతో పాటు స్ఫూర్తినిచ్చే కథనాలు రావాలని ప్రముఖ సినీ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ అన్నారు. గురువారం ఫిలింఛాంబర్‌లోని రామానాయుడు కళామండపంలో జరిగిన వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫిలిం అండ్ టీవీ డైరెక్టరీ ఆవిష్కరణ, డిజిటల్ మీడియా జర్నలిస్టుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో డిజిటల్ మీడియాకు హద్దులు లేకుండా పోయిందని టాలెంట్, వార్తలపై అవగాహన ఉన్న ఎంతో మంది జర్నలిస్టులుగా మారుతూ వార్తలు అందిస్తున్నారని అన్నారు. కొన్ని సార్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాను డిజిటల్ మీడియా దాటేస్తుందేమోనని కూడా అనిపిస్తుందని మెయిన్ స్ట్రీమ్ సంస్థలు కూడా ఇప్పుడు డిజిటల్ జర్నలిజంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. మా అసోసియేషన్ ఈసీ మెంబర్ విష్ణు బొప్పన మాట్లాడుతూ ప్రతియేటా వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో టీవీ ఆర్టిస్టులతో పాటు డిజిటల్ రంగంలో పని చేస్తున్న వారిని సత్కరించుకోవడం, ప్రోత్సాహం అందించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా 2025 టీవీ డైరెక్టరీని ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా ఎంతో మంది చిన్న పిల్లలకు ఆరోగ్య, విద్య అవసరాలకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతియేటా వివిధ విభాగాల ద్వారా సమాజానికి కృషి చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ మీడియాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు నాగరాజు, రవి శంకర్, సుమన్, జాఫర్, ప్రభు, వీఎస్ఎన్.మూర్తి, స్వప్న, రోహిత్, అంజలి, వంశీకూరపాటి, నిరుపమ, నిఖిల్, విజయేంద్ర సింహ, గీతాంజలి, డాక్టర్ నాగేశ్వర్ రావు పూజారి, రమేష్ చందు, బ్రదర్‌షఫి, క్రాంతి, జాస్మిన్, తేజస్వి, కునపరెడ్డి అనిల్ తదితరులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత కే.ఎస్.రామారావు, ఎస్ఆర్ఆర్ విజయగణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే రాములోరి కళ్యాణ తలంబ్రాలు



కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్, ఆర్టీసీ అధికారులు

**చార్మినార్, మార్చి 27 ప్రభాతవార్త :** తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలు కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్ పిలుపు నిచ్చారు. ఏప్రిల్ నెల 6వ తేదీన భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులకు ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలను అందజేసేందుకు టిజిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఫలక్‌నుమా డిపో ఆధ్వర్యంలో 151 రూపాయలు చెల్లించి దేవాలయాలు వద్ద, ఎంజిబిఎస్‌లోని కార్గో, పార్శిల్ కౌంటర్ల లో భక్తులు బుకింగ్ చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు. సాయిబాబా దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్, తలంబ్రాలు అడ్వాన్స్ బుకింగ్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఫలక్‌నుమా డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జి.సతీష్ కుమార్, అధికారి సాయికృష్ణతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## నైపుణ్యత వెలికితీయడానికి కళారంగం ఎంతో దోహదం : ప్రిన్సిపాల్ శేఖర్



బాగ్‌లింగంపల్లి డాక్టర్ అంబేద్కర్ కళాశాలలో 'ప్రొడెక్షన్ ఓరియెంటెడ్ థియేటర్ యాక్టింగ్ శిక్షణ శిబిరం' నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కళ కిరణాలు కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రొడెక్షన్ ఓరియెంటెడ్ థియేటర్ యాక్టింగ్ శిక్షణ శిబిరం' కార్యక్రమం జరిగింది. మార్చి 10వ తేదీ నుంచి ప్రారంభమైన ఏప్రిల్ వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ఈ శిబిరంలో 20 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ శిబిరానికి కన్వీనర్‌గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, కోకన్వీర్‌గా కల్చరల్ కోఆర్డినేటర్ సుంకరి నవీన్, మాస్టర్ ట్రైనర్‌గా బిర్రు కిరణ్ శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల్లో ప్రత్యేకమైన టాలెంట్‌ను వెతికితీయడానికి కళారంగం ఎంతో దోహదం చేస్తాయని మట్ట శేఖర్ అన్నారు. ఈ శిబిరంలో ఎలా యాక్టింగ్ చేయాలో ఒక మంచి డ్రామా రూపంలో చూపించే ప్రయత్నం చేశారు.

## ధోభిఘాట్ బస్తి వాసులకు మంచినీటి సమస్య పరిష్కారం

### -కార్పొరేటర్ పావనీ వినయకుమార్



కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ లోని దోబి ఘాట్ బస్తీలో గత పదిహేను ఏళ్ళ క్రితం తీసివేసిన మంచినీటి పబ్లిక్ నల్లా కనెక్షన్‌ను, బస్తి వాసులు విజ్ఞప్తి మేరకు, వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి నల్లా కనెక్షన్ ను పునరుద్ధరించడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ వివరించారు. నూతన మంచినీటి సరఫరా కొరకు పబ్లిక్ నల్లాను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ధోభి ఘాట్ బస్తి వాసులు గురువారం ..కార్పొరేటర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బస్తి వాసులకు కార్పొరేటర్ ˇబ్లిక్ నల్లా ఏర్పాటు చేయించడం అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, సాయి కుమార్, ఆనంద్ రావు, బస్తి వాసులు మల్లికార్జున్, రమేష్, నాగరాజు, పూజిత, శోభ, సురేష్, వరమ్మా, సంజీవ, లక్ష్మి ...మ్మ, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఆర్ట్ గ్యాలరీ" డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** హర్ ఆర్ట్ గ్యాలరీ" డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని దాశరథి థియేటర్‌లో ప్రముఖ హస్త కళా కారిణి, హస్త కళా శిరోమణి పి.కమలా ప్రసాదరావు సృష్టించిన, సహస్రాధిక అద్భుత కళా ఖండాలకు నెలవైన "హర్ ఆర్ట్ గాలరీ" పై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం ఐలమ్మ ఆర్ట్ గాలరి హాలు లో ప్రదర్శింపబడునని గ్యాలరీ చైర్మన్(పిఆర్), సంస్కృతిరత్న డా.కె.ధర్మారావు, దాశరథి థియేటర్ ముఖ్యులు బి.డి.ఎల్ సత్యనారాయణ వివరించారు. మహిళల కృషికి, మహిళాభ్యుదయానికి మహిళా స్ఫూర్తి కి ఆలవాలంగా పేరొందిన ఈగాలరి విశిష్ట తను, ప్రపంచవ్యాప్తగా పేరు గాంచిన ఈ ఆర్ట్ గ్యాలరీ విశేషాలను తెలియజేసే ఈ డాక్యుమెంట్‌రీ చిత్రానికి ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు దర్శకత్వ పర్యవేక్షణ గౌతమ్ చిత్రీకరణ, యం.వి.ఆర్. యస్ యస్. మూర్తి దర్శకత్వం వహించిన చిత్రానికి , స్క్రీన్ ప్లే ఎడిటింగ్, నిర్మాత సంస్కృతిరత్న, కె.ధర్మారావు వ్యవహరించారని తెలిపారు.



బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



రాష్ట్ర అసెంబ్లీ సభను చూసేందుకు వచ్చిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అనంతరం బయట పోటోలు దిగిన దృశ్యం

## 2న ఢిల్లీలో జరిగే బిసిల మహాధర్నాను విజయవంతం చేయాలి

### -బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్



ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నరేందర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, రామకృష్ణ, సాంబశివగౌడ్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్తం** ఏప్రిల్2న జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరించి అనంతరం నరేందర్‌గౌడ్ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా లెక్కల్లో సమగ్ర కులగణనతో నిర్వహిచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో బిసిలకు 42 రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు ఒరుగంటి వెంకటేశం గౌడ్, సరికొండ రామ కృష్ణం రాజు, దేశగౌని సాంబశివ గౌడ్, అల్లం పల్లి రామకోటి ముదిరాజ్, శివకుమార్, బిమాగౌని సౌజన్య, బెక్కం వెంకట్, అనంతుల రామ్మూర్తి గౌడ్, ఎర్ర శ్రీహరి, గిరగాని భిక్షపతి గౌడ్, మల్లేష్ యాదవ్, కొండ పల్లి రజిత, పులియగారి సరితా ,పెంట అజయ్ పటేల్ ,పర్వతగిరి విజయ్ కుమార్, శివకుమార్ తెలంగాణ ఉద్యమకారులు, పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : బానుక నర్మధ



4వ వార్డు గాంధీ హట్స్‌లో సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్, మార్చి 27 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. గురువారం 4వ వార్డు జెబిఎస్ సమీపంలోని గాంధీ హట్స్‌లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు డిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహయ సహకారాలతో అయా బస్తీలలో నెలకొన్న సమస్యలను బోర్డు సిఈఓ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు బస్తీ అధ్యక్షురాలు సురేఖ, బిజెపి వార్డు అధ్యక్షుడు సచిన్, నాయకులు టోపీ శంకర్, విజయానంద్, నాగభూషణ్ రెడ్డి, రాజ్ మల్లేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి గుండగౌని మైసయ్యగౌడ్



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిజెపి యువనేత కోవా రాహుల్

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** అనునిత్యం పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి గుండగౌని మైసయ్యగౌడ్ అని వక్తలు కీర్తించారు. బిజెపి సీనియర్ నేత కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి ప్రముఖ సంఘసేవకులు గుండగౌని మైసయ్యగౌడ్ 26వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ తండ్రి అయిన మైసయ్యగౌడ్ నల్లగొండ జిల్లా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బిజెవైఎం యువనేత కోవా రాహుల్ హాజరై ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. గుండగౌని మైసయ్యగౌడ్ ఆర్ఎస్ఎస్, జనసంఘ్‌లలో ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్ష అనుభవించారని, నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా రెండుసార్లు ప్రజాసేవకు అంకితమైనారన్నారు. బిజెపి పార్టీ, పేదల ప్రజల సంక్షేమం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారనానరు. బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ తన తండ్రి మైసయ్యగౌడ్ గురించి భావోద్వేగంతో మాట్లాడుతూ తన తండ్రిపై రెండుసార్లు ఐఎస్ఐ ఉగ్రవాదులు దాడి చేశారని, ఎస్ఎఫ్ఐ కూడా కత్తితో దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. తన తండ్రి అనునిత్యం ప్రజలకు సేవ చేయడం, ఎప్పుడూ ప్రాణాలకు భయపడలేదన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి, బిజెపి పార్టీ బలోపేతం కోసం ఆయన ఎల్లప్పుడు కష్టపడ్డారన్నారు. నల్లగొండ జిల్లాలో నీటి కోసం, ఫ్లోరోసిస్ సమస్యలకు వ్యతిరేకంగా పాదయాత్రలను చేశారన్నారు. భారతమాత గర్వించదగ్గ ఆయన కుమారుడిగా జన్మించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిక్‌మెట్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్, బిజెపి నేతలు ఉపేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతి

**చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త:** తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతిని పురస్కరించుకుని శ్రీ సాయశృతి మ్యూజిక్ అకాడమి అధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తన గాన కార్యక్రమం జరిగింది. ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకా రుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులతో సామూహిక సంకీర్తనార్చన అద్భుతంగా సాగింది. వర్ధమాన గాయనీమణులు నందిని, యామినిల సహకారంతో అకాడమీకి చెందిన సుమారు 50 మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. అలాగే టీటీడీ ఆస్థాన విద్వాంసుడు. దివంగత గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ స్వరపర్చిన అన్నమయ్య కీర్తనల గానంతో గరిమెళ్లకు నివాళులు అర్పించారు. హరిహర కళాక్షేత్రం సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి పాల్గొన్నారు.



ఆస్తి పన్ను వసూల్‌పై అధికారులకు పలు సూచనలు చేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్

## నేడు శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

**షాద్‌నగర్, మార్చి 27, ప్రభాతవార్త:** హిందువాహిని ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్‌ను నేడు ఉదయం 9గంటలకు శివమారుతిదేవాలయంలో ఆవిష్క రించనున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు హరిభూషన్ తెలిపారు. ఈ కార్య క్రమానికి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయనకోరారు.

## రాజీవ్ యువ వికాస్ గడువు పొడిగించాలి

**జిల్లేడు చౌదరిగూడ, మార్చి 27, ప్రభాతవార్త:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగయువతకు ఉపాధికల్పన కోసం అమలుపరుస్తున్న రాజీవ్ యువ వికాస్ గడువు పొడిగించాలని ధర్మ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు గిరి గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 5వ తేదివరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువుపెట్టిందని అన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన ధృవపత్రాలు సమర్పించేందుకు సమయం సరిపోవడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వంస్పందించి దరఖాస్తుగడువు పొడిగించాలని కోరారు.

## రైతన్నలకు బాసటగా సొసైటీ బ్యాంకులు

### -డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులారెడ్డి

**నందిగామ, మార్చి 27, ప్రభాతవార్త:** ఆరుగాలం శ్రమించి లోకానికి అన్నం పంచే అన్నదాతల అభివృద్ధి లక్ష్యంగా సొసైటీ బ్యాంకుల సేవలందించడం అభినందనీయమని డిసిసిబి డైరెక్టర్, మేకగూడ సింగిల్‌విండో చైర్మన్ కంకంటి మంజులారెడ్డి అన్నారు. గురువారం నందిగామమండలం మేకగూడగ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో జరిగిన మహాజనసభలో ఆమె రైతులకు పంటరుణాల చెక్కులను అందజేశారు. నందిగామ, కొత్తూరు మండలాలకు చెందిన 6మంది పాడిరైతులకు గొర్రెలు, ఆవులు, గేదెలకు దీర్ఘకాలిక అప్పులు (పంటరుణాలు) రూ.78లక్షల70వేలు చెక్కులను అందజేశారు. అలాగే 5మంది రైతులకు క్రాప్‌లోన్ కింద రూ.5లక్షల 50వేలు చెక్కులు ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీ నుండి తీసుకున్న పంటరుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పారిశ్రామిక ప్రాంతం పైగా రియల్‌ఎస్టేట్‌పరంగా అభివృద్ధిచెందిన ఈప్రాంత రైతులు సొసైటీ బ్యాంకులో డిపాజిట్లు పెట్టడానికి ముందుకు రావాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కాలపరిమితిని మరో ఆరునెలలు పొడిగించినందుకు కాంగ్రెస్ సర్కారుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు అందించడానికి తమ సొసైటీ సిద్ధంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు యేన్నం బలవంత్‌రెడ్డి, పలుగుట్ట శంకరయ్య, ఎమ్మె.జంగయ్య, కొర్ర తావూరియా, కురువ యాదయ్య, ఎన్.యాదమ్మ, రైతులు పెంజర్ల భీమయ్య, దామోదర్‌రెడ్డి, సిద్దాపూర్ సురేందర్‌రెడ్డి, ఇన్ముల్ నర్వ రమేష్, రంగారెడ్డి, మామిడి శేఖర్‌రెడ్డి, సి.కృష్ణారెడ్డి, వనం శేఖర్, గోవింద్‌రెడ్డి బ్యాగారి రాజు, ఎడ్ల చంద్రమ్మ, సొసైటీ సిఈవో వినయ్‌కుమార్, యాదయ్య, సంఘసిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాజీవ్ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -కాంగ్రెస్ యువనేత శివగళ్ల సుమన్

**నందిగామ, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరమని, వారంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నందిగామ కాంగ్రెస్ యువ నాయకుడు శివగళ్ళ సుమన్ కోరారు. నిరుద్యోగ యువతీయువకులకు ఉపయోగకరంగా ఉండే అన్నిరకాల యూనిట్లకు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందన్నారు. ఈవ్యాపారంద్వారా నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి తోడ్పాటు అందించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ రాజీవ్ యువ వికాస పథకం ద్వారా లబ్ధి పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగ యువతీయువకుల జీవితాల్లో వెలుగులు నింపడానికి తెచ్చిన ఈపథకాన్ని ప్రజల్లోకి తెచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యోగ ఉపాధి కల్పనే ధ్యేయంగా నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

### -హెచ్‌సియు ప్రొఫెసర్ వెంకటరమణ

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 27, ప్రభాతవార్త:** ప్రపంచ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ వెంకటరమణ అన్నారు. పోచారం మున్సిపల్ దివ్యానగర్‌లోని నల్ల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు జరిగే జాతీయస్థాయి టెక్‌ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారంజరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన కళాశాలచైర్మన్ మల్లారెడ్డి తోపాటు పలువురు ప్రొఫెసర్లు హాజరై జ్యోతి ప్రజ్వలనచేశారు. ఈకార్య క్రమంలో కళాశాల డైరెక్టర్ దివ్య నల్ల, విద్యాసంస్థల కోశాధికారి స్నేహ నల్ల, కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎన్‌వి. రమేశ్ తదితరులు మాట్లాడారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఎ.రాజశేఖర్ వందనసమర్పణ చేశారు. కార్య క్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాచారంలో సిపిఎం పార్టీ నిరసన

**యాచారం, మార్చి 27, ప్రభాతవార్త:** రామోజీ ఫిలింసిటీ ఇళ్ళస్థలాలకొరకు చేపట్టిన కార్యక్రమంలో పోలీసుల అరెస్టులకు నిరసనగా గురువారం యాచారం సాగర్‌పై సిపిఎంపార్టీ ఆధ్వ ర్యంలో ఆందోళన వ్యక్తంచేశారు. 27వేలమంది ఫార్మసిటీ పాదయాత్రకు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకోవద్దని ఖండిస్తున్నామన్నారు. సిపిఎంపార్టీ జిల్లాకమిటీసభ్యులు అంజయ్య, పార్టీ మండలకార్యవర్గసభ్యులుజంగయ్య, చందునాయక్, మండలకమిటీసభ్యులు జగన్, విప్లవ కుమార్, పార్టీనాయ కులు శ్రీరాములు, శ్రీశైలం, రమేష్, లక్ష్మణ్, రాములు, పార్టీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధితో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

**మలక్ పేట ,మార్చి 27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధితో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభ్యమవుతు న్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మలక్ పేట లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో పలువు రు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్య మంత్రి సహాయనిధితో పేద ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుం దని తెలిపారు. అదేవిధంగా కళ్యాణ లక్ష్మి పథకం మహిళలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయి

-ఎంబిటి అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంబిటి అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ తదితరులు

**మలక్ పేట, మార్చి 27, ప్రభాతవార్త:** ఇఫ్తార్ విందులు మతసా మరస్యాన్ని పెంపొందిస్తాయనిఎంబిటీ అధికార ప్రతినిధి అంజాదుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఎంబిటీ నాయకులు మహ్మద్ హమీద్, మహ్మద్ ఆదిల్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి నాయకులు, కార్యక ర్తలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులతో అన్ని వర్గాల ప్రజల మధ్య స్నేహభావం, ఆప్యాయత, అనురాగం వెల్లివిరుస్తాయని తెలిపారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గా నిలుస్తాయ ని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఉస్మాన్, అబ్దుల్ రెహమాన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి




ర్యాలీలో విద్యార్థినిలు

**హయత్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు పాటుపడాలని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం, మర్రిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఎన్ ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా నీటిని పొదుపుగా వాడాలని, తడి, పొడిచెత్తను వేరుచేసి చెత్తకుండీలలో వేయాలని, మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయరాదని పేర్కొంటూ విద్యార్థి నిలు వాల్‌పోస్టర్లు, పెయింటింగ్స్ ద్వారా ప్రచారం నిర్వహించా రు. ఈక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతిఒక్కరు సహకరించా లని కోరారు. బేటీబచావో-బేటీ పడావో నినాదంతో బాలికల జీవ న స్థాయిని పెంపొందించేందుకు కృషిచేయాలని కోరే చిత్రపటాలు గోడలపై సందేశాత్మకంగా చిత్రీకరించారు. ఎన్ఎస్ఎస్ ఛైర్‌పర్సన్ కె.పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తేజశ్రీ, సౌ మ్య, అర్చన, సాయిహర్షిత, మీన, మనోజ్ఞ, గాయత్రి పాల్గొన్నారు.

## ఘనంగా ఈదమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవం



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి దంపతులు

**సైదాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ డిఎస్ నగర్‌లోని శ్రీ ఈదమ్మ తల్లి దేవాలయం అయిదవ వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల బలరాం, వరికు ప్పల యాదయ్య, శ్రీనివాస్, వరికుప్పల చంద్రయ్య, కాశీ రాము లు, డి.కృష్ణ, గోవింద్, ఈదయ్య, బక్కయ్య, బాలయ్య, రాము లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న

**సైదాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** కందికంటి శంకరయ్య గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సరూర్‌నగర్ గౌడ సంక్షేమ సంఘం భవనంలో పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బిఎన్‌రెడ్డి డివిజన్ మాజీ కార్పొరేటర్ లక్ష్మిప్రసన్న రామ్మోహన్ గౌడ్, హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కందికంటి శంకరయ్యగౌడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కంది కంటి శ్రీధర్‌గౌడ్, మాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బేర బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో పన్నులు వసూలు చేసే దమ్ము కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలకు లేదు

-మీర్‌పేట్‌లో పెంచుతారా?: అందెల శ్రీరాములు యాదవ్



కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను తూర్పారబడుతున్న మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** హైదరాబాద్ పాత బస్తీలో ఇంటి పన్నులు, విద్యుత్, నీటి బిల్లులు వసూలు చేయలేని చేతగాని ప్రభుత్వం నగర శివార్లలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మాత్రం విపరీతంగా ఇంటి పన్నులు పెంచి అమాయక పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నదని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఎద్దేవా చేశారు. పెరిగిన ఇంటి పన్నులను నిరసిస్తూ వాటిని తగ్గించాలనే డిమాండ్‌తో మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బిజెపి ఆధ్వ ర్యంలో రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతిచారి, తులసి ముఖేష్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో మీర్‌పేట్ చౌరస్తాలో పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి ప్రద ర్శనగా కార్పొరేషన్ ముందు ఏర్పాటు చేసిన శిబిరానికి విచ్చేసి బైఠాయించిన వారికి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. అయితే బిజెపి ప్రతి ష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడు తూ పన్నుల పెంపు విషయంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్‌ను తూర్పారబట్టారు. పాతబస్తీలో పన్నులు వసూలు చేయలేని దద్దమ్మ ప్రభుత్వాలు కాంగ్రెస్, బిఆర్ ఎస్‌లవని దుయ్యబట్టారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ఇంటి పన్నుల పెంపును మొదటి నుండి బిజెపి వ్యతిరేకించి కలెక్టర్, సిడిఎంఎ, కమీషనర్‌లకు వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేశా రు. పన్నులు తగ్గించే వరకు బిజెపి ప్రజల పక్షాన నిలిచి పో రాడుతుందని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇం ద్రారెడ్డి మీర్‌పేట్ కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నుల విష యాన్ని ప్రస్తావించాలని ఆయన డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం ఏది కావాలన్నా పాలకులకు గుర్తు కొచ్చేది రంగారెడ్డి జిల్లాయేననీ అయితే ఇక్కడి ప్రజలపై పన్నుల భారం మోపి ఇబ్బందులకు గురి చేయడం శోచనీయమన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష శిబి రంలో మొదటి రోజు పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్‌రెడ్డి, పెండ్యాల నర్సింహ, పాలమూరి విజయలక్ష్మి రాజు, జిల్లెల అరుణారెడ్డి, రాత్లావత్ నీలా రవినాయక్, కొండ్రు గౌరీ శంకర్‌లతో పాటు నాయకులు సూల ప్రభాకర్, మద్ది రాజశేఖర్‌రెడ్డి, జిల్లెల ప్రభాకర్‌రెడ్డి, ద్యాసాని తిరుప తిరెడ్డి, మహిళా నాయకురాళ్లు అర్పితా రాధాకృష్ణ, రజనీ రాజ్‌పుత్, హారిత తదితరులు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కోదూరు సోమేశ్వర్, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, ఇంద్రావత్ రవినాయక్, కీసర హరినాథ్‌రెడ్డి, గాజుల మధు, కీసర కృష్ణారెడ్డి, చవ్వ శ్రవణ్, భీమ్‌రాజ్, ధరంకార్ కిశోర్, చింతల రాఘవేందర్, శ్రీనివాస్ నాయక్, విక్కీ సాగర్, ఆవుల సత్తయ్య, మెకం సుధాకర్, వరికుప్పల బుచ్చిరాము లులతో పాటు పలువురు పాల్గొన్నారు. మీర్‌పేట్ భాజపా నేతల దీక్షలకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ నాయకులు చెరుకు పల్లి వెంకట్‌రెడ్డి, మర్రి ప్రభాకర్‌రెడ్డి తదితరులు సంఘీ భావం తెలిపారు.

## బ్యాంబు ట్రీ పార్క్ అభివృద్ధికి కోటి డెబై లక్షలు మంజూరు : కార్పొరేటర్ రాగుల



కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డిని సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు.

**వనస్థలిపురం. మార్చి. 27. ప్రభాతవార్త.** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రైతు బజార్ సమీపంలో గల హెచ్.ఎం .డి. ఏ. పార్కు సుందరీకరణకు 1కోటి 70 లక్షలు మంజూ రు అయినట్లు కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి తెలిపా రు. గురువారం పార్క్ ను సందర్శించిన కార్పొరేటర్ ను వాకర్స్ అసోసియేషన్, పతంజలి యోగా సమితి సభ్యులు పార్కు అభివృద్ధి కి నిధులు మంజూరు చేయించినందులకు శాలువాతో సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లా డుతూ పార్కులో వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, గ్రీనరీ, జిమ్ పరికరాలు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. పార్కులో పాదచారులు ఆహ్లాదకరమైన వాతావరణం లో సేద తీరేలా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత కోట్లాది రూపాయల తో రోడ్లు, డ్రైనేజీ, పార్కుల అభివృద్ధి చేపట్టడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. డి.ఏ.అధికారి, అసోసియేషన్ సభ్యులు యాదయ్య, మోహన్ రావు గుప్త, డాక్టర్ శూలపాణి, మోహన్ రెడ్డి, గంగం శివశంకర్, శ్రీధర్ రాజు యాదవ్, సత్యనారాయణ, మురళి గుప్త పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ : శ్రీకాంత్



సమావేశంలో మాట్లాడుతున్న పంగ శ్రీకాంత్

**ఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయని నాగోల్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు పంగా శ్రీకాంత్ పేర్కొన్నారు. నాగోల్ బిజెపి కార్యాలయంలో డివిజన్ బిజెపి నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఒకే దేశం, ఒకే ఎన్నిక అనేది భారత ప్రభుత్వం ప్రతిపాదన అని, దేశంలోని అన్ని ఎన్నికలను ఒకేరోజు లేదా నిర్దిష్ట సమయ వ్యవధిలో నిర్వహించి ఎన్నికల ఖర్చు ను తగ్గించి, ప్రజా ధనం వృధాను తగ్గిస్తుందన్నారు. దేశ అభివృద్ధి కోసం బిజెపి వన్ నేషన్ వన్ ఎలక్షన్ సమర్థి స్తున్నా సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరి గింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ కో కన్వీనర్ కాలం శెట్టి లయ, డివిజన్ కన్వీనర్ బద్దం బాల కృష్ణ గౌడ్, కో కన్వీనర్ అనిత రెడ్డి పాల్గొన్నారు. స్పందించని తొలగింపునకు గురైన న్యాక్ ఇంజనీర్ లుఎల్.బి.నగర్, మార్చి 27 ప్రభాతవార్త: అవినీతి ఆరోపణలతో తొలగింపు లకు గురైన న్యాక్ ఇంజనీర్ లు స్పందించడం లేదని సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ ఏసిపి సత్యభామ పేర్కొన్నారు. అక్రమ భవన నిర్మాణాలకు సంబంధించి చర్యలు చేపట్టాల్సిన న్యాక్ ఇంజనీర్ లపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆలంబరతి కీలక నిర్ణ యం తీసుకోవడంతో జిహెచ్ఎంసి పరిధిలోని అధికారులు, సిబ్బంది టెన్షన్కు గురయ్యారు. సరూర్ నగర్ సర్కిల్ పరిధిలో పలువురు న్యాక్ ఇంజనీర్ లు తొలగింపు నాకు గురికాగా వారికి సంబంధించిన వివరాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు అప్పగించాల్సి ఉంది. అయితే స్వయంగా ఏసిపి వారికి ఫోన్ చేసినప్పటికీ ఎవరు స్పందించడం లేదని ఆమె తెలిపారు. జిహెచ్ఎంసి నిబంధనలో వ్యతిరేకించే వి ధంగా ఉండకూడదని ఆమె తెలిపారు

## ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జై బాపు, జై భీమ్ సంవిధాన్



ప్రొజెక్టర్ ద్వార వీడియోను వీక్షిస్తున్న అదం సంతోష్ ఇతర నాయకులు

**తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యాన్ని రక్షిం చుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు... జై భీమ్.. సంవి ధాన్ కార్యక్రమం తీసుకొచ్చారని సికింద్రాబాద్ కంటేన్మెంట్ ఎమ్మెల్యే అదం సంతోష్ కుమార్ అన్నారు. లాలాపేట్‌లోని నఫీజ్ ఫంక్షన్ హాల్ లో జై బాపు జై భీమ్ జై సంవి ధాన్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజత ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా కల్వ సుజాత మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధుల ను, రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోం దని ఆరోపించారు. నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాల కు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందని, బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకు వస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదా న్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పార్టీ నేతలకు, శ్రేణులకు సూచించారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని తారు మారు చేయాలని చూస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పేలా కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్ర తి నాయకుడు ఈ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిం చాలన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఇంటికి తాకుతుందని సంతోష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు బ్రహ్మజీ, జీడీ అమర్నాథ్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ అమీర్, అనిల్, సందీప్‌రాజ్, కిషో ర్ యాదవ్, గంట రాజు, ప్రభాకర్, శేఖర్ గౌడ్, బాబా, అశోక్, శైలెందర్, మహేష్, మున్నా, అన్వర్, సైదులు, కైసర్, శ్రీనివాస్, శశాంక్, కిట్టు, హన్మంత్, గోపాల్, విశాల్, రవి, కిరణ్, ప్రసాద్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ లార్డ్స్ పాఠశాలలో క్రీడో కార్యక్రమం




వినూత్న విద్యాభ్యాసం చేస్తున్న లార్డ్స్ విద్యార్థులు

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ పాఠశాలలో క్రీడో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా ప్రదర్శించిన విద్యా భ్యాస ప్రదర్శనలు, ప్రయోగాలు ఆకట్టు కున్నాయి. అదే విధంగా పేరెంట్స్ ఎంగేజ్ మెంట్ ప్రోగ్రాం కూడా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీర ప్ప, వైస్ ఛైర్మన్ బెర్ల శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్ట ర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్‌కుమార్, ప్రి న్సిపాల్ సంతోష్, ఇంఛార్జి రేఖా సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## రంజాన్‌ను ముస్లిం కుటుంబాలు సంతోషంగా జరుపుకోవాలి: తీగల విక్రంరెడ్డి



ముస్లిం మహిళలకు రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి ఆకాంక్షించారు. కార్పొరేషన్‌లోని 16వ డివిజన్‌లోని పాశ్ కాలనీలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఎనుగుల అనితా యాదవ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన ఆయన ముస్లింలకు రంజాన్ తోఫాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి రంజాన్‌కు ముస్లింలకు రంజాన్ తోఫా లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్‌కుమార్, ఉయ్యాల నవీన్‌గౌడ్, సిద్దాల పద్మ అంజయ్య, ఎం.ఎ.రజాక్, బొమ్మరబోయిన యాదగిరి ముదిరా జ్, చింతపట్ల జ్ఞానేశ్వర్‌చారి, జెఠావత్ శ్రీనివాస్ నాయక్, జమాల్‌పూర్ సునీత, తుమ్మల నిర్మలారెడ్డి, మేకల యాదగిరి, బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్, గీతలతో పాటు పలువురు నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## నాచారం మున్నూరు కాపు సంఘం కార్యవర్గానికి సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లను అందజేస్తున్న పిల్లి శ్రీనివాసరావు

**నాచారం, మార్చి 27 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస రావు నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తిప్పిరి రాజబాబు, కార్యవర్గ సభ్యులకు అధికారిక అను బంధ సంఘం గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ప్రధాన కార్యదర్శి నగేష్, తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు మహాసభ మహిళా అధ్యక్షురాలు చామకూర సుజాత, సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చే చేకూరి వెంకటేశ్వర్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందుకున్నారు.

## కులం, ఆదాయ ధృవీకరణ పత్రాలు త్వరగా ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలి




చైర్మన్ నగరిగారి ప్రీతమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిపిసిసి ఎస్‌సి విభాగం కన్వీనర్ బి.వై.సుదీష్ కుమార్

**సైదాబాద్, మార్చి 27 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకునే యువతకు కులం, ఆదాయ పత్రాలు త్వరగా ఇచ్చేలా తహశీల్దారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ టిపిసిసి ఎస్‌సి విభాగం కన్వీనర్ బి.వై.సుదీష్ కుమార్ ఎస్‌సి కార్పొరే షన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్‌కు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సుదీష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ యువత కోసం రూ.6వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథ కాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా అర్హు లైన యువకులకు రూ.4లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. లోన్ అమౌంట్‌ను బట్టి 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీ వస్తుందన్నారు. ఎ స్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాలకు చెందిన వారు ఈ స్కీ మ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్ర మంలో మేడ్చల్ జిల్లా ఎస్‌సి విభాగం అధ్యక్షుడు పత్తి కుమార్, గంధం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృశ్యం.

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవ ర్గంలో నెలకొన్న పలు సమస్యలను గురువారం స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు చేపడుతున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడనక సాగుతున్నాయని, పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రస్తా వించారు. గతంలో ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రెండుసార్లు సందర్శించారని, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన కోరారు. అదే విధంగా ఉప్పల్, రామంతాపూర్, చర్లపల్లిలోని చెరువులను సుం దరీకరణ చేయాలని, చెరువుల అభివృద్ధికి తగు ప్రాధా న్యత ఇవ్వాలని ఆయన కోరారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ సమస్యలను నోట్ చేసుకున్నామని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సమా దానం ఇచ్చారు.

## నాట్యాచార్యులు శ్రీనివాస్‌కు ఉగాది పురస్కారం



నాట్యాచార్యుడు శ్రీనివాస్‌కు ఉగాది పురస్కారం అందజేస్తున్న నిర్వహకులు దృశ్యం.

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** శాస్త్రీయ నృత్యంలో గత 20 సంవత్సరాలుగా పలువురికి శిక్షణ ఇచ్చి నృత్య కళాకారులుగా తీర్చిదిద్దిన రామంతాపూర్‌కు చెందిన కోనూరు శ్రీనివాస్‌కు ఉగాది పురస్కారంతోపాటు, నాట్య ప్రవీణ్ అవార్డు లభించింది. ఈ మేరకు గురువారం రామంతాపూర్ ఆర్టీసీ కాలనీ కమ్యూనిటిహాల్‌లో జరిగిన కార్యక్రమంలో శ్రీ సాయి మీరా కల్చర్ సొసైటి అధ్యక్షు డు ప్రొ.వెనుకపల్లి తిరుపతయ్య, చైర్మన్ కర్ణకంటి పోతనాచార్యులు శ్రీనివాస్‌తోపాటు హిందుస్తానీ సంగీత విభాగంలో అనుములు హోష, డాక్టర్ శరత్ చంద్రలకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది సందర్భంగా వివిధ రంగా ల్లో సేవలు అందించిన వారికి పురస్కారాలు అందజే సినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నృత్య కారులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి వికె.రాధాకృష్ణ ఆయన నివాసంలో కలిసి సన్మానించి, షిరిడి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న చకిలం రమణయ్య గుప్త (ఎల్.బి.నగర్ ప్రభాతవార్త)

## ఇంకుడు గుంతలతో నీటి సంరక్షణ : బన్నాల గీత



చిలుకానగర్‌లో ఇంకుడు గుంతలలో మట్టి వేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల మీదుగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బాలాజీ ఎన్‌క్లేవ్‌లో ఇంకుడు గుంతలలో పేరుకునిపోయిన చెత్తా చెదారం తొలగించి ఇసుక, కంకర వేసి వర్షం నీరు నిల్వ ఉండే విధంగా పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ వర్షాకా లంలో నీరు ఇంకుడు గుంతలలోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకో వాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలని సూచించారు. మారి స్వచ్ఛంద సంస్థ, జోషి స్కూల్ సహకారంతో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సంతోష్‌కుమార్, డిజిఎం రజనీకాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు బన్నాల ప్రవీ ణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, శ్రీనివాస్‌యాదవ్, బాలు, మహేందర్, శ్యామ్, కాలనీ నేతలు జగదీశ్వర్‌రెడ్డి, కౌశిక్, సత్య నారాయణ, కేశవరెడ్డి, ఉదయ్, రమణగుప్త సిద్దేశ్వర్, సత్య నారాయణ, జగదీష్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం : పరమేశ్వర్‌రెడ్డి



కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బాలకృష్ణనగర్ కాలనీ నేతలు

**రామంతాపూర్, మార్చి 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, పార్టీ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ అధ్యక్షుడు ఎం.రఫిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో రామంతాపూర్ బాలకృష్ణనగర్ కాలనీ అధ్యక్షుడు కోలిచల్మి స్వామితోపాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి మా ట్లాడుతూ రామంతాపూర్‌లో పెండింగ్‌లో పనులు వేగవంతం చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసు కుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉపేం దర్, సందీప్, భాస్కర్, రాజిరెడ్డి, శాగ శ్రీధర్, సతీష్‌గౌడ్, లుకా స్, శోభ, అంబిక, గొలుసుల స్వామి, ఖాసీంగౌడ్, నాగ మల్ల య్య, శంకర్‌గౌడ్, శంభులింగం, రాంచందర్, నాగరాజు, చల్లా రావు, నరసింహా, వెంకటయ్య, ప్రభాకర్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న ప్రదర్శనలు




వీడ్కోలు కార్యక్రమంలో ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు దృశ్యం.

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో మూడో సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ బ్రదర్ కల్లరక్కల్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని విజ యాలు అందుకోవాలని సూచించారు. మరో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జయంతిరెడ్డి, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ పునః నిర్మాణానికి విరాళం

**ఉప్పల్, మార్చి 27 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో శ్రీ అయ్య ప్ప స్వామి ఆలయ పునః నిర్మాణానికి రామంతాపూర్‌కు చెందిన సర్వ నరసింహా యాదవ్, కొమరమ్మ దంపతులు రూ.లక్ష 11వేల అందజేశారు. ఈ మేరకు గురువారం ఆలయ కమిటి నేత లకు చెక్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు చేయూత అందిస్తామని తెలిపారు. ఆలయంలో భ క్తులకు వివిధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి నేతలు మురళీధర్‌నాయర్, రేవు నరసింహ కురుమ, నామ్ రాజిరెడ్డి, నగేష్‌గుప్త, అరుణ్‌సాయి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలు: పారిజాత



ముస్లిం పెద్దకు ఖర్జూరా తినిపిస్తున్న మాజీ మేయర్

**సరూర్‌నగర్, మార్చి 27 ప్రభాతవార్త:** ఇఫ్తార్‌లు మత సామర స్యానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బాలాపూర్ మండలంలోని మల్లాపూర్‌లో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఖర్జూరా పండ్లను పంపిణీ చేసి ఉపవాస దీక్షల్లో ఉన్న ముస్లిం లకు దీక్షలను విరమింపజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇఫ్తార్‌లతో సోదర భావం పెంపొందుతున్నదని అన్నారు. ఈ కా ర్యక్రమంలో యెల్మేటి అమరేందర్‌రెడ్డి, చిగిరింత నర్సింహారెడ్డి, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, జల్‌పల్లి మాజీ చైర్మన్ అబ్దుల్లా సాది, యూసుఫ్ పటేల్, రవూఫ్, సయ్యద్ అఫ్జల్, రియాజ్‌లతో పాటు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, చిగిరింత దయాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రశాంతిహిల్స్ రోడ్ నెంబర్ 5లోనున్న శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠాన్ని సందర్శించి పూజలు చేసిన కమీషనర్ జ్ఞానేశ్వర్